ఎంజీఎం జంక్షన్‌లో రోడ్డుపై తుపాకీ

గుర్తించి, మట్టివాడ పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్

సుబేదారి/మట్టివాడ, ఆగస్టు 23 : నడిరోడ్డుపై ఆటో డ్రైవర్‌కు దొరికిన తుపాకీని మట్టివాడ పోలీసులకు అప్పగించాడు. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం తెల్లవారుజామున అయ్యప్ప గుడి నుంచి పైడిపల్లి మీదుగా నగరంలోని ఎంజీఎం జంక్షన్‌కు ధరావత్ శ్రీను తన ఆటోలో వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై పడి ఉన్న కార్బన్ ఆయుధాన్ని చూసిన ఆటో డ్రైవర్ ఒక్కసారిగా కంగుతిన్నాడు. వెంటనే ఆ ఆయుధాన్ని తీసుకొని మట్టివాడ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి డ్యూటీలో ఉన్న సిబ్బందికి అప్పగించాడు. విచారణ చేపట్టిన పోలీసులు మణిపూర్ రాష్ట్రానికి డీసీఎం వాహనంలో ఆయుధాలను తీసుకెళ్తన్న క్రమంలో తుపాకీ రోడ్డుపై ఎందుకు పడి ఉంటుందని ఆలోచనలో పడ్డారు. ఈలోగా సీఆర్పీఎఫ్ 58 బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్‌కుమార్ స్టేషన్ వచ్చి ఆ ఆయుధం తనదేనని, డీసీఎం నుంచి జారిపడడంతో వెంటనే ఆయుధం కోసం వెతుకుతున్నట్లు తెలిపారు. ఎక్కడా కనిపించకపోవడంతో స్టేషన్‌కు వచ్చినట్లు చెప్పారు. పూర్తి వివరాలు సేకరించిన అనంతరం ఆయుధాన్ని అధికారికి అప్పగించి, అతడి నుంచి రసీదు తీసుకొని జనరల్ డైరీలో నమోదు చేశారు.

ప్యానల్ అడ్వకేట్‌గా నర్సింహరాములు

హసన్‌పర్తి, ఆగస్టు 22 : వరంగల్ జిల్లా కోర్టులో భారత్ సంచార్ నిగమ్ (బీఎస్ఎన్ఎల్) సంస్థకు ప్యానల్ అడ్వకేట్‌గా హసన్‌పర్తికి చెందిన పొరండ్ల నర్సింహరాములును సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ లీగల్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నర్సింహరాములు 1994 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పని చేస్తున్నారు.

పూర్వ విద్యార్థులతో గురువులు

కిట్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హసన్‌పర్తి, ఆగస్టు 23 : కిట్స్‌లో 1980-84 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 40 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకుని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎండీ, ఇండియన్ ఏజెన్సీస్, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల సలహాదారులు నేరెళ్ల ధనుంజయ, దయానందరెడ్డి, కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు హాజరయ్యారు.

శిథిలావస్థలో లింగమడుగుపల్లి పాఠశాల

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

చెట్ల కిందే విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ఆత్మకూరు, ఆగస్టు 23 : మండలంలోని లింగమడుగుపల్లి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకున్నది. ఏడాది కింద అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారని, ఇటీవల కురిసిన వర్షాలకు గోడలు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. భవనం ఎక్కడ కూలిపోతుందోనని విద్యార్థులకు చెట్ల కింద, ఆరు బయటే విద్యా బోధన చేస్తున్నామ న్నారు. మొత్తం పాఠశాలలో 15 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని, 1 నుంచి 3వ తరగతి వరకు చెట్ల కింద, 4,5 తరగతులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఇరుకు గదిలో బోధన సాగుతోందని చెప్పారు. పంచాయతీ కార్యాలయానికి వివిధ పనులపై గ్రామస్తులు వస్తే, చదువు చెప్పడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. సౌకర్యాలు లేక పోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నూతన భవనాన్ని నిర్మించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

చిల్డ్రన్స్ పార్క్‌లో రూ. 2కోట్లతో అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

హనుమకొండ, ఆగస్టు 23 : బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2 కోట్లతో నిర్మించనున్న దివ్యాంగ పిల్లల వసతి గృహం, ఆడిటోరియం, పార్క్ సుందరీకరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి శంకుస్థాపన చేసారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ హైడ్రా తరహాలో నగరంలో అక్రమ కట్టడాల నిర్మూలనకు డీసీపీ అధికారిని నియమించబోతున్నట్లు తెలిపారు. భద్రకాళి బండ్, పద్మాక్షి, ఏకశిల పార్కు, పబ్లిక్ గార్డెన్ తదితర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని పోలీస్ శాఖకు ఆదేశాలిచ్చామన్నారు.

విధానం మార్చుకున్న బీజేపీ

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హనుమకొండ, ఆగస్టు 23 : మహిళలకు న్యాయం చేస్తాం.. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అని ప్రకటించిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇప్పుడు 'మాతో ఎవరుంటే.. మేము వారితో ఉంటాం.. అని కొత్త విధానాన్ని అమలు చేస్తున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ అన్నారు. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నక్కలగుట్టలోని హరిత హోటల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన జరిగిన వెంటనే వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పారిపోయారని, మూడు రోజుల్లోనే అతడిని ప్రభుత్వం మరో చోట నియమించిందని, ఘటన వెనుక ప్రభుత్వ పాత్ర లేకుంటే ఇదంతా ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మోదీ ఊపిరి అదానీ చేతిలో ఉందని, ఆ కారణంగానే అదానీని మోదీ కాపాడుతున్నారన్నారు. ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమని రేవంత్ చెబుతుతున్నారన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు

ఆత్మకూరు, ఆగస్టు 23 : బీసీ, ఎస్సీ హాస్టల్స్‌ను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఎంఆర్ఐ రవీందర్‌రావు, హాస్టల్ వార్డెన్ రవికుమార్ పాల్గొన్నారు. అలాగే, మండల కేంద్రంలోని పంచకూట శివాలయాన్ని పంచాయతీరాజ్ డీఈ భానుకుమార్, ఏఈ యుగేంధర్ పరిశీలించారు. కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, ఉప్పుల సుదర్శన్, రేవూరి దేవేందర్‌రెడ్డి, బూర కిశోర్ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

మాజీ ఎమ్మెల్యే పర్యటన

ఎల్కతుర్తి, ఆగస్టు 23 : మండలంలోని ఎల్కతుర్తికి చెందిన అల్లకొండ రాజు నూతన గృహ ప్రవేశానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగం రాజు అనారోగ్యంతో బాధపడుతుండగా అతడి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, మునిగడప శేషగిరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

హసన్‌పర్తి : జయగిరికి చెందిన జనుగాని సదానందం తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపీగౌడ్ శుక్రవారం పరామర్శించి, రూ.8వేలు ఆర్థిక సాయం అందజేశారు.

నాబార్డ్ సమావేశంలో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్

హనుమకొండ, ఆగస్టు 23 : ముంబై నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య (ఎన్ఎఎఫ్ఎస్‌సీఓబీ) ఆధ్వర్యంలో స్వల్పకాలిక సహకార క్రెడిట్ విధానాలపై (ఎస్టీసీసీఎస్) నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ నిర్వహించిన సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరయ్యారు. టెస్కాబ్ డైరెక్టర్లు కొండూరు రవీందర్‌రావు, చిట్టి దేవేందర్‌రెడ్డి, భోజారెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

ఆత్మకూరు, ఆగస్టు 23 : ఆత్మకూరు కు చెందిన పాండవుల రఘు కిరాణా షాపులో శనివారం దాడులు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని సీచ్ చేసి నిర్వాహకుడు రఘుపై కేసు నమోదు చేసినట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు.

కమిటీని సన్మానిస్తున్న సభ్యులు

పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 23 : పీఆర్టీయూ అధ్యక్షుడిగా అబ్బు బుచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి సూరిబాబు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా జీ భుజంగ రావు, అసోసియేట్‌గా ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా టీ గ్రేసమ్మ, కార్యదర్శిగా సీహెచ్ కిరణ్‌ను ఎన్నుకున్నారు.

క్యాంటిన్ పనులను పరిశీలిస్తున్న అశ్వినీ తానాజీ వాకడే

మహిళా శక్తి క్యాంటీన్‌ను త్వరగా సిద్ధం చేయాలి : గ్రేటర్ కమిషనర్

వరంగల్, ఆగస్టు 23 : కార్పొరేషన్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్‌ను త్వరగా సిద్ధం చేయాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె క్యాంటిన్ పనులను పరిశీలించారు. మెప్మా టౌన్ ప్రాజెక్టు అధికారి కోలా రాజేశ్‌కుమార్, డీఈ రవికిరణ్, ఏఈ రాగి శ్రీకాంత్, టీఎంసీ రమేష్, సీవో రజిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఎదుట ధర్నా చేస్తున్న హార్టికల్చర్ కార్మికులు

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

వరంగల్, ఆగస్టు 23 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో హార్టికల్చర్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హార్టికల్చర్ విభాగ కార్మికులకు కరీంనగర్ కార్పొరేషన్ మాదిరిగా రూ.15,500 చెల్లించాలని, ప్రతి నెలా 5న వేతనాలు ఇవ్వాలన్నారు. వీరిని ఔట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు సింగారపు బాబు, జన్ను ప్రకాశ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : మంత్రి సీతక్క

శాయంపేట, ఆగస్టు 23 : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని మంత్రి సీతక్క అన్నారు. శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు తొలి ఒడి అమ్మ ఒడి అని, మలి ఒడి పాఠశాల అని పేర్కొన్నారు. పాశ్చాత్య సంస్కృతి దేశంలోకి చొరబడి సినిమాలు, మొబైల్ ఫోన్ల ద్వారా వస్తున్న వీడియోలు చూస్తూ యువత చెడు బాట పడుతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

విష జ్వరంతో చిన్నారి మృతి

నిత్యశ్రీ (ఫైల్)

గీసుగొండ, ఆగస్టు 23: విష జ్వరంతో చిన్నారి మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని విశ్వనాథపురంలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూల మహేందర్-శ్రీలత దంపతుల కుమార్తె నిత్యశ్రీ (9) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. 20న నిత్యశ్రీకి జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక వైద్యుడిని సంప్రదించి సిరప్ వాడటంతో తగ్గింది. గురువారం చిన్నారికి వాంతులు, విరేచనాలు కావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తుండగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి చనిపోయినట్టు తల్లిదండ్రులు తెలిపారు.

అన్నలు నా బిడ్డ జీవితాన్ని నాశనం చేశారు

- ఏడేండ్లు సేవ చేయించుకొని హతమార్చారు
- భోరున విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు

ఇంటిముందు విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు పోచమ్మ, బాలయ్య

కాప్రా, ఆగస్టు 23: 'అమ్మా, నాకు ఉద్యోగం దొరకబోతోంది, త్వరలోనే మన కష్టాలు తీరుతాయి' అందరూ జాగ్రత్తగా ఉండండి అంటూ ఇంటి నుంచి వెళ్లిన పల్లెపాటి రాధ అటు నుంచి అటే అదృశ్యమై పోయిందనీ, ఏడేండ్ల తర్వాత విగతజీవిగా తిరిగి వచ్చిందని మావోయిస్టు రాధ అలియాస్ నీల్సో తల్లిదండ్రులు పల్లెపాటి పోచమ్మ, పల్లెపాటి బాలయ్య భోరున విలపిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పల్లెపాటి బాలయ్య జీవనోపాధి కోసం కుటుంబంతో 35 ఏండ్ల క్రితం కాప్రాలోని ఇందిరానగర్‌కు వచ్చాడు. ఆయనకు భార్య, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె రాధ అలియాస్ నీల్సో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (డీఎంఎల్‌టీ)కోర్సు పూర్తి చేసింది. మహిళలను చైతన్యం చేసేందుకు, వరకట్న దురాచారాలను, మద్యం వంటి చెడు అలవాట్లనుంచి కుటుంబాలను దూరం చేసేందుకు ఆమె స్వచ్ఛంద సంస్థలో చేరింది. చక్కటి గొంతు, తెలివితేటలు, సమాజాన్ని చైతన్య పరిచాలనే దృక్పథం నచ్చి ఆమెను స్వచ్ఛంద సంస్థ వారు చేర్చుకున్నారు. ఆ సంస్థవారే తమ బిడ్డను ఉద్యమం బాట పట్టిస్తారని ఊహించలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. 2017లో 17 ఏండ్ల వయస్సులో రాధ తమను విడిచి వెళ్లిందని, ఎంత వెతికినా దొర కలేదని చెప్పారు. ఆమె మావోయిస్టుల దళంలో చేరినట్టు మూడేండ్ల క్రితం తెలిసిందని అన్నారు. ఈ నెల 19న ఆమె మృతి చెందిందని, భద్రాచలం వద్ద మృతదేహం ఉన్నట్టు సమాచారం వచ్చిందని తెలిపారు. రాధను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులే చంపారని చెప్పారు. ఆమె ఉద్యమానికి ద్రోహం తలపెట్టే వ్యక్తి అయితే ఏడేండ్లు ఎలా పనిచేస్తుందని ప్రశ్నించారు. దళితురాలు అయినందునే కోవర్టు ఆరోపణతో హతమార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంతోమంది ఎన్నో ఏండ్లు నక్సల్స్‌గా పనిచేసి ఏదో ఒక దశలో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని, తన బిడ్డకు మాత్రం ఆ అవకాశం లేకుండా చేశారని విలపించారు. 'ఏడేండ్లు సేవ చేయించుకున్నారు, నా బిడ్డను ఎలా చంపాలనిపించిందయ్యా మీకు' అని తల్లి పోచమ్మ గొల్లుమంది. పేదరికంలో ఉన్న తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

వనపర్తి జిల్లాలో దాహం.. దాహం

- నిలిచిన మిషన్ భగీరథ సరఫరా
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

జగత్‌పల్లి సమీపంలో ఎయిర్‌వాల్వ్ గుంతలోంచి నీటిని తొలగిస్తున్న దృశ్యం

వనపర్తి, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ) : వనపర్తి జిల్లాలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. భగీరథ పైపులైన్‌కు అదనంగా పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా వద్ద ప్రత్యేక ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ పథకంలోనే దాదాపు 57 కిలోమీటర్ల ప్రత్యేక లైన్‌కు ఆరుచోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేయలేదు. వేసవిలో చేయాలనుకున్నా నీటిఎద్దడి ఏర్పడుతుందన్న కారణంతో అప్పట్లో అధికారులు విరమించుకున్నారు. ప్రస్తుతం ఈ పనులు చేపట్టడంతో జిల్లాలోని సగభాగానికిపైగా పట్టణాలు, గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీనికితోడు రాజపేట సమీపంలో భగీరథ పైపులైన్ పగలడంతో నీటి సమస్య మరింత తీవ్రమైంది. కొన్ని ప్రాంతాల్లో అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా ప్రజలకు సరిపోవడం లేదు. స్థానికంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ బోరుమోటర్లను ఆశ్రయిస్తున్నారు. భగీరథ పథకంలో పలు పోస్టులు ఖాళీలు ఉండటంతో పర్యవేక్షణ కొరవడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి మాట్లాడుతూ పైపులైన్లను అనుసరించి కొన్ని వాల్వ్‌లు ఏర్పాటు చేయడం కోసం నీటి సరఫరాను నిలిపివేసినట్టు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి చేయాలనుకున్నా వర్షాల కారణంగా ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు.

'తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవు'

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవని, స్వార్జిత ఆస్తిని తనకు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చే అధికారం తల్లికి ఉంటుందని హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సుశీల్ అగర్వాల్ అనే మహిళకు భర్త నుంచి సంక్రమించిన ఇంటిని ముగ్గురు కుమారులకు సమానంగా పంచకుండా పెద్దకుమారుడి పేరుతో గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ చేయడాన్ని సివిల్ కోర్టు సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ భజరంగ్‌లాల్ అగర్వాల్ అనే వ్యక్తి హైకోర్టులో దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ధర్మాసనం కొట్టివేసింది. ఆ ఆస్తిని ఉమ్మడి కుటుంబ ఆస్తిగా ప్రకటించాలన్న వాదన చట్ట వ్యతిరేకమని తేల్చింది. ఆ ఆస్తి యజమానిగా తల్లికే పూర్తి హక్కులు ఉంటాయని తీర్పు చెప్పింది.

ఆ అధికారం ఐటీడీఏ పీవోలకు లేదు

- సివిల్ సూట్ల విచారణపై హైకోర్టు స్పష్టీకరణ
- పెండింగ్ సూట్లను కలెక్టర్లకు అప్పగించాలని తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): ఏజెన్సీ ప్రాంతాల్లో సివిల్ సూట్లను విచారించే అధికారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో)కి లేదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఏజెన్సీ చట్ట నిబంధనల ప్రకారం సివిల్ సూట్లపై విచారణ జరిపే అధికారం జిల్లా కలెక్టర్లకు మాత్రమే ఉన్నదని, ఆ అధికారాన్ని ప్రభుత్వ అదనపు ఏజెంట్లుగా పీవోలకు కట్టబెట్టడం చెల్లదని స్పష్టం చేసింది. 2002లో ఉట్నూరు ఐటీడీఏ పీవోకు సివిల్ సూట్లను విచారించే అధికారాన్ని అప్పగిస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఐటీడీఏ పీవోల వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ సూట్లను కలెక్టర్లకు బదిలీ చేయాలని ఆదేశించింది. ఒక సివిల్ వివాదంలో డాక్యుమెంట్లను పరిశీలించేందుకు చేతిరాత నిపుణులకు పంపాలన్న అభ్యర్థనను తిరస్కరిస్తూ ఉట్నూరు ఐటీడీఏ పీవో ఉత్తర్వులు జారీచేయడంపై హస్నాపూర్ గ్రామానికి చెందిన చవన్ ప్రకాశ్ హైకోర్టును ఆశ్రయించడంతో జస్టిస్ కే శరత్ శుక్రవారం ఈ తీర్పును వెలువరించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క మిందరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
PUB/0944
ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎల్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

01 NIT No: C/E.29/TRD/ SC/ 29/ 2024-2025, పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 29/ 2024-2025, తేది: 22-08-2024. JMKT: BPQ-KZJ సెక్షన్ (కి.మీ. 353/702)పై OPL & HSP స్టేషన్ మధ్య ఫోర్ లేన్ ROB ప్రతిపాదిత నిర్మాణంకు సంబంధించి TRD మోడిఫికేషన్స్. **ప్రకటిత వ్యయం: రూ. 67,72,241.72. పూర్తి చేయు కాలం:** 3 నెలలు, **ముగింపు తేది:** 20-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http:// ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎల్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)
PUB/0947

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎల్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

01 NIT No: C/E.29/TRD/ SC/ 26/ 2024-2025, పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 26/ 2024-2025, తేది: 21-08-2024. SC డివిజన్: SC డివిజన్ 4G LTE R డెవలప్‌మెంట్‌కు సంబంధించి 25kv ATs ఏర్పాటుకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం: రూ. 13,68,56,784.74. పూర్తి చేయు కాలం:** 180 రోజులు, **ముగింపు తేది:** 17-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http:// ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీ చెయ్యబడును) కొరకు గమనించగలరు..

సీనియర్ డివిజినల్ ఎల్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్
A1092

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
PUB/0940

No.C/MD/43/Fresh Referral Hospitals /2024
తేది:22.08.2024

ప్రైవేట్ హాస్పిటల్స్ ఎంప్యానెల్‌మెంట్

01	పని పేరు	వికారాబాద్, పార్లి, కరీంనగర్, మంచిర్యాల, హన్మకొండ/ వరంగల్ మరియు ఖమ్మం వద్ద ఎమర్జెన్సీ కేర్ నిమిత్తం రైల్వే లబ్ధిదారులకు రెఫరల్ హాస్పిటల్స్‌గా ప్రైవేట్ హాస్పిటల్స్ ఎంప్యానెల్‌మెంట్.

దరఖాస్తు నమూనా, నియమ నిబంధనలు మరియు పూర్తి వివరాలు ఈ నోటీస్‌తో పాటు జతచేయబడినవి, అవి వెబ్‌సైట్ **www.scr.indianrailways.gov.in**లో అప్‌లోడ్ చేయబడినవి.
A1085 **చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్/సికింద్రాబాద్**

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
PUB/0948

ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన

దిగువ సూచించిన